క్లుప్తంగా

చలివేంద్రం ప్రారంభం



అచ్చంపేట రూరల్: పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో సోమవారం నియోజకవర్గ రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించారు. సామాజిక సేవల్లో తాము ముందుంటామన్నారు. వేసవి కాలంలో బాటసారుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో బాల్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

స్కూల్ బ్యాగ్‌ల వితరణ



నాగర్‌కర్నూల్ రూరల్: మండలంలోని శ్రీపురం ప్రాథమిక పాఠశాలలో 4, 5 తరగతి చదువుతున్న 110 మంది విద్యార్థులకు హైదరాబాద్‌కు చెందిన బియాండ్ లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులు, ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నర్సింగరావు, యాంకర్ రాఖీ శ్రీకాంత్ పాల్గొని మాట్లాడారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా పేద విద్యార్థుల కోసం తమవంతు సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ నిరంజన్, ఎంపీటీసీ వహీద, నాయకులు ప్రసాద్, మల్లికార్జున్‌రెడ్డి, చంద్రనారాయణ పాల్గొన్నారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో దీక్ష



నాగర్‌కర్నూల్‌రూరల్: టీఎస్‌పీఎస్సీ బోర్డును రద్దు చేయాలని కోరుతూ సోమవారం బీఎస్పీ ఆధ్వర్యంలో సోమవారం దీక్ష చేపట్టారు. జిల్లా కార్యదర్శి బోనాసి రాంచందర్, ఇన్‌చార్జ్ అంతటి నాగన్న, అసెంబ్లీ అధ్యక్షుడు పృథ్వీరాజు మాట్లాడారు. 30 లక్షల మంది నిరుద్యోగులతో చెలగాటం ఆడుతున్న టీఎస్‌పీఎస్సీ బోర్డును వెంటనే రద్దు చేసి, పేపర్ లీకేజీకి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలన్నారు.

కోతుల బారి నుంచి కాపాడాలని వినతి



అమ్రాబాద్: కోతుల బారి నుంచి ప్రజలు, పంటలను రక్షించాలని మాజీ ఎంపీటీసీలు సత్యనారాయణ. ముక్రామ్‌ఖాన్, బట్టి కృష్ణయ్య సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలల్లో కోతుల బెడద అధికమైందని తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి కోతులను ఇతర ప్రాంతాలకు తరలించాలని వారు కోరారు.

పెంచిన జీతాలను అమలు చేయాలి



నాగర్‌కర్నూల్ రూరల్: స్థానిక జనరల్ ఆస్పత్రిలో పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వం పెంచిన జీతాలను వెంటనే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రామయ్య డిమాండ్ చేశారు. సోమవారం సూపరింటెండెంట్ రఘుకు వినతిపత్రం సమర్పించారు. జీఓ నంబర్ 60ని అమలు చేసి, సిబ్బందిని పెంచాలని కోరారు. 132 మంది ఆస్పత్రిలో పనిచేయాల్సి ఉండగా కేవలం 32 మంది మాత్రమే పనిచేస్తున్నారని అన్నారు. ఫలితంగా కార్మికులు తీవ్ర పనిభారంతో అనారోగ్యానికి గురవుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో రాధా, బాలామణి, బాలకృష్ణమ్మ, శాంతమ్మ, జమీర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

వెల్దండ: మండలంలోని ఉబ్బలగట్టుతండా పంచాయతీలోని జనాలగట్టుతండాలోని సోమసాత్ ఆలయ అభివృద్ధికి సోమవారం ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు వరప్రసాద్‌రెడ్డి రూ.50వేల విరాళం అందజేశారు. కార్యక్రమంలో తార్య, హర్చంద్, మంగ్య, సాజ్యానాయక్, కోట, తావుర్య, లాల్యానాయక్ తదితరులు ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

పెంట్లవెల్లి: మండల కేంద్రానికి చెందిన కొండ అరవిందుకు సీఎంఆర్‌ఎఫ్ నుంచి రూ.60 వేల చెక్కు మంజూరైంది. సోమవారం వారికి ఎంపీటీసీ సుమలత చెక్కును అందించారు.

విద్యార్థుల జీవితాలతో చెలగాటం



కొల్లాపూర్‌లో వినతిపత్రం అందజేస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

- పేపర్ లీకేజీలపై ఎమ్మెల్యే కార్యాలయాల ముట్టడి

కొల్లాపూర్: యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని నాయకులు ముట్టడించారు. టీఎస్‌పీఎస్సీ, ఎస్సెస్సీ పేపర్ల లీకేజీపై ఎమ్మెల్యే స్పందించాలని వారు డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీలో బీజేపీ, బీఆర్‌ఎస్ నాయకుల పాత్ర ఉందన్నారు. ఈ అంశంపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక స్కాముల్లో పాత్రదారులుగా ఉన్నారని, వాటి నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు పేపర్ లీకేజీ వ్యవహారాన్ని వెలుగులోకి తీసుకువచ్చారన్నారు. రెండు పార్టీలు విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయని ఆరోపించారు. క్యాంపు కార్యాలయంలో మాజీ మార్కెట్‌కమిటీ చైర్మెన్ నరేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉదయ్‌కుమార్ యాదవ్, వహీద్, బాబా, మౌలాలి, నర్సింహ, హుస్సేన్ తదితరులున్నారు.

కల్వకుర్తిరూరల్: పేపర్ల లీకేజీతో పాటు సోమవారం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసనకు దిగారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ముట్టడికి ప్రయత్నించారు. నియోజకవర్గ అధ్యక్షుడు అనిల్‌గౌడ్ ఆధ్వర్యంలో కార్యకర్తలు క్యాంపు కార్యాలయంలోకి దూసుకొచ్చారు. ముందే సిద్ధంగా ఉన్న పోలీసులు కార్యకర్తలను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో బాలరాజు, శ్రీనివాస్ యాదవ్, వంశీ, కొండల్‌యాదవ్, సుదర్శన్, ఉదయ్ తదితరులు ఉన్నారు.



కల్వకుర్తిలో అరెస్ట్ చేస్తున్న పోలీసులు



అచ్చంపేటలో యూత్ కాంగ్రెస్ నాయకులను అడ్డుకుంటున్న పోలీసులు

అచ్చంపేట రూరల్: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని యూత్ కాంగ్రెస్ నాయకులు ముట్టడించేందుకు యత్నించారు. పోలీసులు వారిని అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. రెండు పర్యాయాలు ముట్టడికి యత్నించినా పోలీసులు అడ్డుకున్నారు. కార్యక్రమంలో అజయ్‌యాదవ్, ఖాదర్, రాజు, అంజి, లడ్డుయాదవ్, శివ, మహేష్, హరికృష్ణ, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలి

తెలకపల్లి: నిఖిత మృతిపై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ చేయించాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ డిమాండ్ చేస్తశారు. సోమవారం మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ తబితారాణికి వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ మన్ననూరు గురుకుల పాఠశాలలో నిఖితను ఉపాధ్యాయులు కొట్టడం వల్లనే మృతి చెందిందని, ఆమెది ముమ్మాటికి హత్యనే అని అన్నారు. దాన్ని ఆత్మహత్యగా చిత్రీకరించారని ఆరోపించారు. ఈ కేసును తప్పుదోవ పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాశన్న, కృష్ణయ్య, తిరుపతయ్య, రాముడు పాల్గొన్నారు.



వినతిపత్రం ఇస్తున్న కేవీపీఎస్ నాయకులు

మున్సిపాలిటీలో అవినీతిపై చర్యలు తీసుకోండి

నాగర్‌కర్నూల్ రూరల్: స్థానిక మున్సిపాలిటీలో చేస్తున్న అవకతవకలపై ఏసీబీ అధికారులతో విచారణ చేయించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో ఏఓ శ్రీనివాసులుకు వినతిపత్రం అందించారు. మున్సిపాలిటీ ప్రజాప్రతినిధులు తమ సొంత అవసరాల కోసం మున్సిపాలిటీ డీజిల్‌ను వాడుకుంటున్నారని ఆరోపించారు. ఈ మధ్యకాలంలో మున్సిపాలిటీ సమావేశాల్లో ప్రతిపక్ష, అధికార పక్ష ఆరోపణలే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. నెలకు రూ.లక్ష డీజిల్‌కే చెల్లిస్తే మున్సిపాలిటీ అభివృద్ధి ఏవిధంగా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో అశోక్, రామయ్య, నవీన్, సత్యనారాయణ, శివరాం తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం ఇస్తున్న సీపీఎం నాయకులు

పూలే జయంతిని వైభవంగా నిర్వహించాలి



నాగర్‌కర్నూల్ రూరల్: మహాత్మా జ్యోతీరావుపూలే జయంతిని ప్రభుత్వం ఘనంగా నిర్వహించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం బీసీ వెల్ఫేర్ అధికారి శ్రీధర్‌తో సమావేశమై మాట్లాడారు. మంగళవారం నిర్వహించనున్న కార్యక్రమానికి అన్ని పార్టీల బీసీ ప్రజాప్రతినిధులు, కులసంఘాల నాయకులు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు, బీసీలు అధిక సంఖ్యలో పాల్గొనేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో పెద్దయ్య యాదవ్, మల్లేష్‌గౌడ్, నిరంజన్, శ్రీను, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించుకోండి

వెల్దండ: ప్రజావాణి ద్వారా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించుకోవాలని తహసీల్దార్ చంద్రశేఖర్ సూచించారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి ఏర్పాటు చేశారు. తహసీల్దార్‌మాట్లాడుతూ వేసవిలో తాగునీరు సమస్య లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి పత్యానాయక్, ఎక్సైజ్‌శాఖ ఎస్‌ఐ వెంకటేష్, పశువైద్యాధికారి శ్యామ్‌సుందర్, సూపరింటెండెంట్ మోహన్‌లాల్, ఏఈ తిరుపతినాయక్, ఏఓ మంజుల, జ్యోతి తదితరులు ఉన్నారు.

పెంట్లవెల్లి: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి దరఖాస్తులు కరువయ్యాయి. ప్రతి వారం లాగే ఈ సారి కూడా పలు శాఖల అధికారులు గైర్హాజరయ్యారు.

పూలే జయంతి కమిటీ వైస్ చైర్మన్‌గా నాగేష్‌గౌడ్

కల్వకుర్తిరూరల్: ప్రభుత్వం మహాత్మా జ్యోతిబా పూలే జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడంతో పాటు ఉత్సవ కమిటీని నియమించింది. కల్వకుర్తికి చెందిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేష్‌గౌడ్‌ను ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్‌గా నియమించింది. ఈ సందర్భంగా సోమవారం కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ఉప్పునుంతల: కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లి బీజేపీ పటిష్టతకు కృషిచేయాలని అచ్చంపేట నియోజకవర్గ నాయకుడు దేవని సతీష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన బూత్ స్వశక్తి కరణ్ అభియాన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండలంలో 34 బూత్‌లలో 11 శక్తి కేంద్రాలలో బూత్ కమిటీలు ఏర్పాటుచేయాలని సూచించారు.

జర్నలిస్టులను దుర్భాషలాడితే సహించేది లేదు

అచ్చంపేట రూరల్: జర్నలిస్టులను అకారణంగా దుర్భాషలాడితే సహించేది లేదని జర్నలిస్టులు రవూఫ్, భాస్కర్, రాములు, సాయిబాబు, బాల్‌రాజు అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన ముట్టడి కార్యక్రమాన్ని సోమవారం కవరేజ్ చేయడానికి వెళ్లిన జర్నలిస్టులను బీఆర్‌ఎస్ కార్యకర్త దుర్భాషలాడడంపై సోమవారం అంబేడ్కర్ చౌరస్తాలో స్థానిక జర్నలిస్టులు రాస్తారోకో నిర్వహించారు. దుర్భాషలాడిన బీఆర్‌ఎస్ కార్యకర్త శివను వెంటనే అరెస్టు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శివను శిక్షించే వరకు ఐక్యంగా పోరాటం చేస్తామన్నారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఎస్‌ఐ గోవర్ధన్‌కు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో రాఘవేందర్, సుధాకర్, ప్రభాకర్, నాగేశ్వర్‌రావు, రవీందర్‌గౌడ్, కుమార్, తాహేర్, నిరంజన్, రవి, షఫి, శ్రీధర్ పాల్గొన్నారు.



ఎస్‌ఐకి ఫిర్యాదు చేస్తున్న జర్నలిస్టులు

కందనూలు: అచ్చంపేటలో జర్నలిస్టులపై దుర్భాషలాడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా గౌరవ అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖరరావు, కార్యదర్శి రాజేష్‌గౌడ్ సోమవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. వార్త సేకరణ కోసం వెళ్లిన జర్నలిస్టులపై బీఆర్‌ఎస్‌కు చెందిన కొందరు దుర్భాషలాడడం తగదన్నారు.

అధ్వానంగా బీటీ రహదారులు



ఉప్పునుంతల నుంచి మర్రిపల్లి మధ్యలో రోడ్డు దుస్థితి

- అవస్థలు పడుతున్న వాహదారులు

ఉప్పునుంతల: మండలంలో ఏళ్ల తరబడిగా నిర్వహణ లేక బీటీ రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. మండల కేంద్రం నుంచి తాడూరు వరకు, మండల కేంద్రం నుంచి మర్రిపల్లి మీదుగా ఉప్పరిపల్లి వరకు ఉన్న బీటీ రోడ్లు వేసినప్పటినుంచి మరమ్మతులు చేపట్టకపోవడంతో గోతులు పడి వాహనాలు వెళ్లడానికి ఇబ్బందిగా మారింది. కొన్ని చోట్ల బీటీ పూర్తిగా పోయింది. రోడ్డుకు ఇరువైపుల కంప చెట్లు కమ్ముకోవడంతోపాటు మూల మలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు కన్పించక తృటిలో ప్రమాదాలు తప్పిపోతున్నాయని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. మండల కేంద్రం నుంచి తాడూరు రోడ్డు మార్గంలోనే మండల సరిహద్దులో ఉన్న పెనిమిళ్ల వరకు ఎక్కువ గ్రామాలకు వెళ్లడానికి అనువుగా ఉంది. నిత్యం ఈ రోడ్డుపై వాహనాలు ఎక్కువగా తిరుగుతుంటాయి. ఆరేళ్ల క్రితం బీటీ రోడ్డుగా అభివృద్ధి చేసి తిరిగి పట్టించుకోకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. మండల కేంద్రం నుంచి మర్రిపల్లి మీదుగా ఉన్న రోడ్డు మార్గంలో తెలకపల్లితోపాటు నాగర్‌ర్నూల్ జిల్లా కేంద్రానికి వెళ్లడానికి అనువుగా ఉంటుంది. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి దెబ్బతిన్న బీటీ రోడ్లపై శ్రద్ధ తీసుకోవాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు. ఉప్పునుంతల నుంచి మర్రిపల్లి, ఉప్పరిపల్లి మీదుగా అచ్చంపేట–నాగర్‌కర్నూల్ రోడ్డు వరకు 2021–22లో గ్రామీణ రోడ్ల నిర్వహణలో భాగంగా బీటీ రెన్యూవల్ కోసం నిధులు మంజూరై టెండర్ నిర్వహించినా పనులు చేపట్టడానికి కాంట్రాక్టర్లు ముందుకు రాలేదని పీఆర్ ఏఈ సందీప్‌రెడ్డి తెలిపారు.

భగవద్గీతను వక్రీకరించడం తగదు

తెలకపల్లి: గీతా జ్ఞానామృతంపై అనే పుస్తకాన్ని ఇతర రాష్ట్రాల నుంచి కొంతమంది భగవద్గీతన వక్రీకరిస్తున్నారని హిందూ సంఘాల స భ్యులు మండిపడ్డారు. సోమవారం మండల కేంద్రంలో వాటిని అమ్ముతుండగా సభ్యులు వాటిని తీసుకుని చదివి ఇది అసలైన భగవద్గీత కాదని తెలిపారు. అందులోని విషయాలపై అ భ్యంతరం తెలుపుతూ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యా దు చేశారు. అసత్య పుస్తకాలను ఎవరూ చదవద్దని వారు సూచించారు. అనంతరం నెహ్రూ చౌరస్తాలో పుస్తకాలను చింపి వేశారు. శివకృష్ణ, రామకృష్ణ, రాము, శివకేశవులు, చెన్నబాబు, కిశోర్, మల్లేష్ పాల్గొన్నారు.

‘కంటివెలుగు’ను వినియోగించుకోవాలి

తాడూరు: అంధత్వ నివారణకోసం ప్రభుత్వం చేపట్టిన కంటివెలుగు కార్యక్రమం వినియోగించుకోవాలని ప్రోగ్రాం ఆఫీసర్ ఇస్మాయిల్ కోరారు. సోమవారం మండలంలోని శిర్సవాడలో సర్పంచ్ రాజేందర్‌రెడ్డి కంటి పరీక్షలు చేయించుకున్నవారికి అద్దాలను పంపిణీ చేశారు. గోవిందాయిపల్లిలో కంటి పరీక్ష కేంద్రం కొనసాగుతుందని గ్రామంలో వారం రోజులపాటు కేంద్రాలను నిర్వహిస్తున్నామన్నారు.

2 ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

తాడూరు: మండలంలోని యెటిదారిపల్లి సమీపాన దుందుబీవాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సోమవారం పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ శ్రీనివాసులు తెలిపారు. శివప్రసాద్, బాలకృష్ణపై కేసు నమోదు చేసి వాహనాలను సీజ్ చేశామన్నారు.

త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

కందనూలు: త్రైతసిద్ధాంతం ప్రబోధ సేవాసమితి, ఇందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని ఎర్రగడ్డ కాలనీలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం నిర్వహించారు. మనోహర్, సాయి శంకర్ శ్రేష్ఠి, ఉషన్న, నిరంజన్, వెంకటమ్మ, జంగిలయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతు మృతిపై కేసు నమోదు

ఉప్పునుంతల: మండలంలోని కొత్తరాంనగర్‌లో ఆదివారం సాయంత్రం రైతు గుర్రపు శ్రీను మృతిపై సోమవారం మృతుని కుమారుడు గుర్రపు సంతోష్ ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ శేఖర్‌గౌడ్ తెలిపారు. వ్యవసాయ పొలంలో ఆవు వద్దకు వెళ్లిన తన తండ్రిని ఆవు పొడవడంతోపాటు ఎదలపై తొక్కడంతో చనిపోయినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారని ఎస్‌ఐ తెలిపారు.

సమ్మె నోటీసు అందజేత

వంగూరు: సమస్యలు పరిష్కారానికి సమ్మెకు దిగుతున్న వీఓఏలు సోమవారం డీటీ భీష్మనాయక్, ఎంపీడీఓ విజయ్‌భాస్కర్, ఏపీఓ చంద్రయ్యలకు నోటీసు ఇచ్చారు. 16వ తేదీ వరకు ఆన్‌లైన్ సేవలు నిలిపివేసి నిరసన తెలుపుతుండగా, 17వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నట్లు రామస్వామి తెలిపారు.

ఇంటింటి ప్రచారం

అచ్చంపేట రూరల్: టీడీపీ హయాంలోనే బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయని నియోజకవర్గ ఇన్‌చార్జ్ మోపతయ్య అన్నారు. సోమవారం మండలంలోని కొర్రతాండ, బొమ్మన్‌పల్లిలో టీడీపీ ఇంటింటి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కాశన్న, మల్లేష్, బాబు, నిరంజన్, శేఖర్, బాల్యానాయక్, మాల్యానాయక్, జన్యనాయక్ పాల్గొన్నారు.

ఘనంగా ఆర్డీటీ వ్యవస్థాపకుడి జయంతి



కొల్లాపూర్: మండలంలోని నార్లాపూర్‌లో ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి గ్రామస్తులు పూలమాలలు వేసి, నివాళి అర్పించారు. సంస్థ ద్వారా పలు గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీలకు నివాస గృహాలు, ఆస్పత్రి సేవలు, విద్యను అందిస్తున్నారని గ్రామస్తులు వివరించారు. సంస్థకు పేదలు రుణపడి ఉంటారన్నారు. కార్యక్రమంలో దేవని కుమార్, వెంకటస్వామి, శ్రీనివాసులు, రాముడు తదితరులున్నారు.

‘చలో కాకినాడ’ పోస్టర్ విడుదల



కల్వకుర్తిరూరల్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రాన్ని చలామణిలో ఉన్న అన్ని కరెన్సీ నోట్లపై ముద్రించడంతో పాటు ఎస్సీ హక్కుల పరిరక్షణ కోసం ఈ నెల 24న ఏపీలోని కాకినాడలో మాలల యుద్ధభేరి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షుడు నరేందర్ తెలిపారు. సోమవారం పట్టణంలోని సుభాష్‌నగర్ ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో చలో కాకినాడ పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో భారతి, నాగరాజు, ఝాన్సీ, మంగ, పావని, ప్రశాంత్, అజయ్‌కుమార్ పలువురు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక



కొల్లాపూర్: పెద్దకొత్తపల్లి మండలం మరికల్ చెందిన పలువురు సోమవారం పట్టణంలోని కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు సమక్షంలో పార్టీలో చేరారు. వారికి ఆయన కండువాలు కప్పారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ బలమైన శక్తిగా ఎదుగుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన వారిలో రమేష్, శ్రీకాంత్, శివకుమార్‌గౌడ్, కృష్ణయ్యగౌడ్, బంగారి, కొండలయ్య, శేషయ్య, మల్లయ్య, ఆనంద్‌గౌడ్ తదితరులున్నారు.

ఎంపీడీఓగా విజయభాస్కర్

వంగూరు: మండల ఎంపీడీఓగా విజయభాస్కర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా పనిచేస్తున్న భాస్కర్‌ను బదిలీ చేసి ఆయన స్థానంలో కల్వకుర్తి మండల పరిషత్‌లో పనిచేస్తున్న విజయభాస్కర్‌ను ఎంపీడీఓగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

డొంకదారులను బాగు చేయించండి



అధ్వానంగా ఉన్న జంగంరెడ్డిపల్లి డొంకదారి



ఇరుకుగా ఉన్న ఎమిరెడ్డిపల్లి వ్యవసాయ పొలాల డొంకదారి

అమ్రాబాద్: వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు డొంకదారులు సక్రమంగా లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని తిర్మలాపూర్(బీకే), గ్రామ పడమర వైపు పొలాలకు వెళ్లేందుకు అసలు దారేలేదు. జంగంరెడ్డిపల్లిలో తూరుపు డొంక, నేరళ్లవాగు డొంకలు ఇరుకుగా ఉన్నాయి, పడమరి పొలాలకు దారి లేదు. కల్ములోనిపల్లిలో డొంక ఇరుకుగా ఉంది. కుమ్మరోనిపల్లిలో పొలాలకు వెళ్లేందుకు పెద్దవాగుపై నిర్మించిన కల్వర్టు పూర్తిగా ధ్వంసమైంది. వెంకటేశ్వర్లబావిలో పొలాలకు వెళ్లే డొంకదారి అధ్వానంగా ఉంది. వర్షాల సమయంలో డొంక వెంటనే వాగు పారుతుంది. ఎమిరెడ్డిపల్లి డొంక ఇరుకుగా ఉంది. ఫలితంగా రైతులు వ్యవసాయ పొలాలకు ఎరువులు తరలించేందుకు, పొలాల నుంచి ధాన్యం, పశుగ్రాసం తెచ్చుకునేందుకు ఇబ్బందులు పడాల్సి వస్తుంది. అధికారులు స్పందించి జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా డొంక దారులు బాగు చేయించాలని రైతులు కోరుతున్నారు.

ప్రతి కూలీకి పని కల్పించాలి

అచ్చంపేట రూరల్: జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా అన్ని గ్రామాల్లోని కూలీలకు పనులు కల్పించాలని అడిషనల్ డీఆర్‌డీఓ రాజేశ్వరి ఆదేశించారు. సోమవారం మండలంలోని చౌటపల్లిలో ఉపాధి హామీ పనులను పరిశీలించారు. కూలీలతో మాట్లాడి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ మధుసూదన్‌గౌడ్, ఏపీఓ పర్వతాలు, ఈసీ భాస్కర్, కార్యదర్శి లింగస్వామి పాల్గొన్నారు.

కొలతల ప్రకారం పనులు

వెల్దండ: జాతీయ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులకు కొలతల ప్రకారం చేస్తేనే వేసవి కూలీ గిట్టుబాటు అవుతుందని ఎంపీడీఓ శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని ఎంజీ తండా, అల్లంతోటబావితండా, బైరాపూర్‌లో జాతీయ ఉపాధి హామీ పనులు, నర్సరీలను పరిశీలించారు. కూలీలతో ఎంపీడీఓ మాట్లాడుతూ వేసవి కాలం కావడంతో ఎండతీవ్రత ఎక్కువగా ఉండడంతో పనులకు ఉదయం వేళ త్వరగా వెళ్లాలని ఆయన సూచించారు. రోడ్లకు ఇరువైపుల నాటిన మొక్కలకు పాదులు చేసి వాటర్ ట్యాంకర్ల ద్వారా నీరు అందించాలన్నారు.



చౌటపల్లిలో కూలీలతో మాట్లాడుతున్న అడిషనల్ డీఆర్‌డీఓ రాజేశ్వరి

కల్వకుర్తి రూరల్: మండలంలోని తాంద్రలో ఉపాధి హామీ పనులను సోమవారం ఎంపీడీఓ ఆంజనేయులు పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీల హాజరును తనిఖీ చేశారు.

తాడూరు: మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వనసర్సరీని ఎంపీడీఓ గంగామోహన్ సోమవారం పరిశీలించారు. ఆయన నర్సరీ నిర్వాహకులకు మొక్కల సంరక్షణపై అవగాహన కల్పించారు.